స్థలాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ వీరన్న, కమిషనర్ అలీ

రూ. 35 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాలి

మున్సిపల్ చైర్మన్ వీరన్న

డోర్నకల్, జనవరి 17 : గత బీఆర్ఎస్ ప్రభుత్వం డోర్నకల్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.35 కోట్లు మంజూరు చేసిందని, వాటితో అభివృద్ధి పనులు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. బుధవారం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ మున్సిపల్ అభివృద్ధికి ఎస్‌డీఎఫ్ నిధులు రూ.25 కోట్లు, టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.10 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మున్సిపాలిటీ యాదవుల కమ్యూనిటీ హాల్, ఎస్సీ కమ్యూనిటీ హాల్, కబరస్తాన్, ఈద్గాకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 35 కోట్లు హోల్‌లో పెటిందని, వాటిని విడుదల చేసి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ మేరకు మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే రాంచంద్రూ నాయక్‌కు వినతి పత్రం అందించినట్లు పేర్కొన్నారు.

సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి అంచనా..

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రాంచంద్రూ నాయక్ ఆదేశాల మేరకు డోర్నకల్ మైనార్టీ పాఠశాల, కళాశాలకు సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి బుధవారం మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ , మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అంచనా వేయించారు. ఎమ్మెల్యే ప్రత్యేక నిధుల నుంచి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం చేపడుతామని సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పర్వీన్ సుల్తానా, మున్సిపల్ ఏఈ బాబు, వాజీద్, అఖిల్ ఉల్లా, ఇబ్రహీం, కొత్త వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ కోసం సర్టిఫికెట్లు అందించాలి

తొర్రూరు డీఈ మధుసూదన్

తొర్రూరు, జనవరి 17: ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ప్రభుత్వం అందిస్తున్న 101 యూనిట్ల ఉచిత విద్యుత్ పొందడానికి అర్హులైన వారు సంబంధిత కుల ధ్రువీకరణ పత్రాలను వెంటనే విద్యుత్‌శాఖ అధికారులకు అందించాలని టీఎస్ ఎన్‌పీడీసీఎల్ తొర్రూరు డివిజనల్ ఇంజినీర్ మధుసూదన్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం నుంచి ఎస్సీ,ఎస్టీ కుటుంబాలకు అందిస్తున్న 101 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగిస్తూ ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఈ పథకానికి అర్హత ఉన్నా సర్టిఫికెట్లు అందించలేదని, ఈ విషయంపై మండలాల్లో అధికారులు గతంలో విస్తృతంగా అవగాహన కల్పించినా అనేక మంది పత్రాలు ఇవ్వలేదన్నారు. తొర్రూరు సబ్‌స్టేషన్ పరిధిలోని తొర్రూరుటౌన్, చిన్నవంగర, పెద్దవంగర, నెల్లికుదురు, మునిగలవీడు, దంతాలపల్లి, నర్సింహులపేట, మరిపెడ, ఎల్లంపేట, చిన్నగూడూరు సెక్షన్ల పరిధిలో ఇప్పటికే 4,614 మంది ఎస్సీలు ఉచిత విద్యుత్ పొందుతున్నారని, ఇంకా 1,986 మంది అర్హులున్నట్లు తెలిపారు. ఎస్టీల్లో 9,273 మంది ఉచిత విద్యుత్‌ను వినియోగించుకుంటుండగా, మరో 4,614 మందిని గుర్తించామన్నారు. వీరు వెంటనే తమ కుల ధ్రువీకరణ పత్రాలను సంబంధిత విద్యుత్ అధికారులకు అందించాలన్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

నెల్లికుదురు, జనవరి 17: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని న్యూ జనరేషన్ ఆఫ్ బీకే పల్లి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు చిర యాకాంతంగౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామంలో విద్యార్థుల్లో చైతన్యం కల్పించేందుకు గ్రామంలో 'యువతకు దిశా నిర్దేశం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత మొబైల్ మోజులో పడి తమ విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. ఉన్నత స్థానాల్లో నిలిచిన వారి జీవిత సత్యాలను వివరించారు. కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి తాళ్ల మహిపాల్, ఇంజినీర్ మహేశ్, కోశాధికారి సింగారపు యాకేశ్, బొల్లు అశోక్, పెరమాండ్ల సుమన్, బింగి శంకర్, జెల్ల ఉపేందర్, ఎస్‌కే అజీమ్, ఎడెల్లి రమేశ్, సురిపెల్లి రాము, పెరుమాండ్ల శరత్, హరీశ్, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

యాదవులకు గొర్రెలను పంపిణీ చేయాలి

గార్ల, జనవరి 17: రెండో విడుత గొర్రెల కోసం డీడీలు కట్టిన యాదవులకు గొర్రెలను పంపిణీ చేయాలని ఎంపీటీసీ గుండెబోయిన నాగమణి కోరారు. బుధవారం సీతంపేట గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. డీడీలు కట్టిన యాదవులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గొర్రెలు అందజేయాలన్నారు. సమావేశంలో నాయకులు వీర్యా, లక్పతి, పూర్ణయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

TO-LET

★HNK బాలసముద్రం LIC డివిజన్ ఆఫీస్ ప్రక్కన 1st ఫ్లోర్ 2000 Sft. ఆఫీసెస్, కమర్షియల్, BIG Family కి కిరాయికి ఇవ్వబడును. సంప్ర: సెల్: 9908117447
NTW-323115

WANTED

jobs Apply Now!

డ్రైవర్ కావలెను

★ హన్మకొండ, బాలసముద్రంలో కారు నడుపుటకు అనుభవం కలిగిన డ్రైవర్ కావలెను. వెంటనే సంప్ర : సెల్: 9908117447
NTW-323114

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319415-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

మరిపెడ మండల సభలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

- సమన్వయంతో పని చేస్తేనే ప్రగతి సాధ్యం
- ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రూనాయక్

మరిపెడ, జనవరి 17: వివిధ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రూనాయక్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుగులోత్ అరుణా రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యుత్, మిషన్ భగీరథ, ఇరిగేషన్‌శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. మండలంలోని ఎల్లంపేట, అనేపురం గ్రామాల్లోని చెరువులకు ఎస్సారెస్పీ కాల్వల ద్వారా నీరు చేరేలా చొరవ చూపాలని సర్పంచులు తాళ్లపల్లి శ్రీను, దామెర వెంకన్న, సూర్యనాయక్ ఎమ్మెల్యేను కోరారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ శాఖ అధికారులకు ఆదేశించారు. మండలంలోని ఉల్లేపల్లి గ్రామంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.15కోట్లతో మంజూరు చేసిన ఆకేరువాగు బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్ కోరారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో కేలోత్ ధన్‌సింగ్, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీంద్రనాయక్, వైస్ ఎంపీపీ గాదే అశోక్‌రెడ్డి, దిగజర్ల శ్వేత, నాతి కృష్ణ, వీరమల్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

గార్ల, జనవరి 17: మండలంలోని అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ బుద్దారం గ్రామ సీనియర్ నాయకుడు రావూరి వెంకట రామయ్య కోరాడు. మంగళవారం ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మె ల్యే రాంచంద్రూనాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రాంపురం పాకాల ఏటి చెక్ డ్యామ్‌పై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని, సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు పెండింగ్‌లో ఉన్న నష్టపరిహారం ఇవ్వాలని, జీవంచిపల్లి దుబ్బతండాలో రోడ్డు నిర్మించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి

కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

గణతంత్ర వేడుకలపై సమీక్షిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్, జనవరి 17: గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీవోసీలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో గణతంత్ర వేడుకల నిర్వహణపై అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర వేడుకల్లో జాతీయ భావం ఉట్టి పడేలా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. జాతీయ పతాకావిష్కరణ, పోలీసుల గౌరవ వందనం, పరేడ్ కార్యక్రమాలను పోలీస్‌శాఖ అధికారులు చేపట్టాలని వివరించారు. జాతీయ జెండా ఆవిష్కరణ పరిసరాల ప్రాంతాల్లో పారిశుధ్య పనుల నిర్వహణను మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. వేదికను పుష్పాలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ముఖ్య అతిథులకు ఆహ్వాన పత్రాలు అందించడం, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసే కార్యక్రమాలను రెవెన్యూశాఖ పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమానికి విచ్చేసే ఆహ్వానితులకు స్వాగతం పలుకుతూ సభ నిర్వహించాలని పేర్కొన్నారు. జిల్లా ప్రగతిపై రూపొందించే కాపీ ఏర్పాట్లను సీపీవో, డీపీఆర్‌వో చూడాలని చెప్పారు. ప్రెస్ గ్యాలరీ ఏర్పాటు చేయాలని తహసీల్దార్‌కు సూచించారు. జాతీయతా భావం ఉట్టి పడేలా సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బా ధ్యతలను విద్యాశాఖ అధికారులు చేపట్టాలన్నారు. ప్ర భుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఫైర్ అధికారిని ఆదేశించారు. గణతంత్ర దినోత్సవాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్‌శాఖ అధికారికి వివరించారు. వేడుకల స్థలాన్ని అధికారులు సందర్శించి ట్రయల్ రన్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, జడ్పీ సీఈవో రమాదేవి, డీఆర్డీవో సన్యాసయ్య, ఉద్యానవన అధికారి సూర్యనారాయణ, విద్యుత్‌శాఖ అధికారి నరేశ్, విద్యాశాఖ అధికారి రామారావు, సీపీవో సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నారాణి పాల్గొన్నారు.

ఆశాజనకంగా ఆయిల్ పామ్ సాగు

జిల్లా ఉద్యానశాఖ అధికారి సూర్యనారాయణ

ఆయిల్‌పామ్ చెట్లను పరిశీలిస్తున్న జిల్లా ఉద్యానశాఖ అధికారి సూర్యనారాయణ

తొర్రూరు, జనవరి 17: ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు ఎంతో మేలు కలుగుతుందని జిల్లా ఉద్యానశాఖ అధికారి సూర్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని కంతాయపాలెంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య ఆయిల్‌పామ్ తోటను, హరిపిరాల గ్రామ శివారులోని ఆయిల్‌పామ్ నర్సరీని ఉద్యానశాఖ అధికారులు సందర్శించారు. పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఆయిల్‌పామ్‌కు ఎక్కువ డిమాండ్ ఉన్నందున, విదేశాల నుంచి ఈ నూనెను దిగుమతి చేసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ విస్తరణకు ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు. ఆయిల్‌పామ్ సాగులో చీడపీడలు, వర్షాలు, కోతులు, అడవి పందులు, గాలి,వానతో ఎలాంటి నష్టం ఉండదన్నారు. ఈ తోటలో అంతర పంటలను సాగు చేసుకోవచ్చని, రైతులు పండించిన ఆయిల్ పామ్ గెలల విక్రయాల కోసం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే జిల్లాలో పలు చోట్ల ఆయిల్‌పామ్ గెలల ఉత్పత్తి ప్రారంభమైందని, ప్రస్తుతం కురవిలో ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో గెలల సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. తొర్రూరు నుంచి ఎంపీపీ అంజయ్య ఆయిల్‌పామ్ తోట నుంచి మొదటి దఫా గెలలను కొనుగోలు కేంద్రానికి తరలించారని, ఫ్యాక్టరీ వరకు పంట రవాణా ఖర్చులను పూర్తిగా టీఎస్ ఆయిల్ ఫెడ్ భరిస్తుందన్నారు. కార్యక్రమంలో డివిజన్ ఉద్యానశాఖ అధికారి రాకేశ్, కృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మరిపెడ, జనవరి 17: ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన గృహ విద్యుత్ వినియోగదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 101 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కుల ధ్రువీకరణ పత్రాలు అందజేసి సద్వినియోగం చేసుకోవాలని తొరూరు ట్రాన్స్‌కో డీఈ మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు. తొర్రూరు సబ్ డివిజన్ పరిధిలోని మరిపెడ, చిన్నగూడూరు, దంతాలపల్లి, పెద్దవంగర, చిన్నవంగర, ఎల్లంపేట తదితర గ్రామాల సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ అధికారులకు తమ కుల ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని పేర్కొన్నారు.

యువకుడిపై దాడి చేసిన నిందితుల అరెస్ట్

పెద్దవంగర, జనవరి 17: యువకుడిపై దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై పీ రాజు తెలిపారు. మండలంలోని కొరిపెల్లి గ్రామానికి చెందిన సాకి సాయికుమార్, సాకి మహేశ్, సాకి యాకయ్య, సాకి రాములు వరంగల్ జిల్లా రాయపర్తి మండలం, మైలారం గ్రామానికి చెందిన తుమ్మ దీపక్‌రెడ్డిపై ఇటీవల దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తులో భాగంగా పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో పారిపోతున్న నిందితులను బుధవారం వెంబడించి అదుపులోకి తీసుకొన్నారు. అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్సై రాజు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

దంతాలపల్లి, జనవరి 17: ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని ముప్పారం క్రాస్ వద్ద బుధవారం జరిగింది. ఎస్సై రమేశ్‌బాబు, స్థానికుల కథనం ప్రకారం.. పెద్దవంగర మండలం కొరిపెల్లి గ్రామానికి చెందిన గాజుల అఖిల్, కృపారాణి అన్నాచెల్లెలు, ద్విచక్ర వాహనంపై మండలంలోని రామవరం గ్రామంలో బంధువుల ఇంటికి వచ్చి తిరిగి వెళ్తున్నారు. భూపాలపల్లి నుంచి సూర్యాపేట వైపు వెళ్తున్న లారీ ముప్పారం క్రాస్ వద్ద ఢీకొనడంతో బైక్‌పై వెళ్తున్న ఇద్దరికి గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేశ్‌బాబు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తొర్రూరు, జనవరి 17: మండలంలోని చింతలపల్లికి చెందిన పంచాయతీ వార్డు సభ్యురాలు మేకల మంగమ్మ కుమారుడు, బీఆర్ఎస్ యూత్‌వింగ్ నాయకుడు సందీప్(26) ఖమ్మంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. దవాఖానకు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. మృతదేహంపై జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు పూలమాల ఉంచి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నాగభూషణం, నాయకులు సతీశ్, కవిత, రాయిశెట్టి వెంకన్న, యాకయ్య ఉన్నారు.

కేసముద్రంలో ఒకరు..

కేసముద్రం: మండలంలోని కోరుకొండపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఈ నెల 16న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిని సంద్రగిరి బాలరాజు (55) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై వంశీధర్ బుధవారం తెలిపారు. రామన్నపేటకు చెందిన బాలరాజు చేపలు అమ్ముతూ జీవనం సాగిస్తున్నాడు. బైక్‌పై కేసముద్రం వచ్చిన ఆయన తిరిగి వెళ్తుండగా కోరుకొండపల్లి క్రాస్ రోడ్డు వద్ద లారీ ఢీకొట్టడంతో కింద పడిపోయాడు. తలకు గాయాలవడంతో చికిత్స కోసం మహబూబాబాద్‌కు తీసుకెళ్లగా, పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బాలరాజు మృతి చెందాడు. మృతుడి భార్య భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ప్రమాదవశాత్తు వాగులో పడి ..

నెల్లికుదురు: చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు ఆకేరు వాగులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో జరిగింది. ఎస్సై కే క్రాంతికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన గుండగాని ఐలయ్య(50) ఈ నెల 15న చేపలు పట్టడానికి మండల కేంద్ర శివారు ఆకేరు వాగు వద్దకు వెళ్లాడు. సాయంత్రం అయినప్పటికీ ఇంటికి రాలేదు. బుధవారం ఆకేరు వాగులో శవమై కనిపించడంతో సమీప రైతులు గుర్తించి కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారం అందించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఐలయ్య భార్య యాకమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవ పరీక్షల కోసం మృతదేహాన్ని మహబూబాబాద్ ఏరియా దవాఖానకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

గుండె పోటుతో వైద్యుడి మృతి

ఉమేశ్(ఫైల్)

తొర్రూరు, జనవరి 17: తొర్రూరులోని అమృత దవాఖాన నిర్వాహకుడు, ప్రైవేట్ వైద్యుడు గుగులోత్ ఉమేశ్ (36) బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. తెల్లవారుజామున నిద్ర లేవకపోవడంతో అనుమానం వచ్చి ఖమ్మంలోని ప్రైవేట్ దవాఖానకు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఉమేశ్‌కు భార్యతో పాటు ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. మరిపెడ బంగ్లాకు చెందిన ఉమేశ్ ఎంబీబీఎస్ పూర్తి చేసి ఎనిమిదేళ్ల కిత్రం తొర్రూరులో స్థిరపడి ప్రైవేట్ దవాఖాన ఏర్పాటు చేసుకొని వైద్య సేవలు కొనసాగిస్తున్నాడు.

అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ

కురవి, జనవరి 17: అయోధ్య నుంచి తెచ్చిన రామ య్య అక్షింతలను సీరోలు మండల కేంద్రంలోని ప్రతి ఇంటికీ సర్పంచ్ శ్యామల రంగమ్మ ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేశారు. ఉపసర్పంచ్ నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, వెంకన్న, వెంకన్న, తిరుమలేశ్, సుమన్, సత్యం, నవీన్, నరేందర్ పాల్గొన్నారు.

మర్రిమిట్ట గ్రామంలో..

గూడూరు: మండలంలోని మర్రిమిట్ట గ్రామంలో అయోధ్య రాముడి అక్షింతలను బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోత్ హుస్సేన్‌నాయక్ బుధవా రం ఇంటింటికీ అందజేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెల్పూరి వెంకన్న, జిల్లా నాయకులు లింగాల రణధీర్‌రెడ్డి, నాయకులు మేర్గు మల్లయ్య, రాంబాబునాయక్, చెల్పూరి శ్రీశైలం, రాజు పాల్గొన్నారు.

ఆలయంలో చోరీ

మరిపెడ, జనవరి 17: మండలంలోని గుండెపూడి సుప్రసిద్ధమైన స్వయంభూ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం రాత్రి చోరి జరిగింది. అర్ధరాత్రి ఆలయంలోని స్టోర్‌రూం తాళాలు పగులగొట్టిన దుండగులు రూ.4లక్షల విలువైన గరుడ, అశ్వ, ఆంజనేయ వాహనాలతో పాటు ఇత్తడి గొడుగులను అపహరించారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలాన్ని తొర్రూరు డీఎస్పీ వెంకటేశ్వరబాబు, సీఐ రాజు పరిశీలించారు. ఫింగర్‌ప్రింట్స్ అధికారులను పిలిపించి వేలిముద్రలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తామని డీఎస్పీ తెలిపారు.

మార్కెట్ పర్సన్ ఇన్‌చార్జిగా రాజూనాయక్

కేసముద్రం, జనవరి 17: కేసముద్రం మార్కెట్ పర్సన్ ఇన్‌చార్జిగా ఆజ్మీరా రాజూనాయక్‌ను నియమిస్తూ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్‌రావు బుధవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు మార్కెట్ కార్యదర్శి అమరలింగేశ్వర రావు తెలిపారు. మార్కెట్ పాలకవర్గాన్ని ప్రభుత్వం ఇటీవల రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆజ్మీరా రాజు నాయక్ పర్సన్ ఇన్‌చార్జిగా నియమించగా, బాధ్యతలు స్వీకరించాడు.

మహాసభలను జయప్రదం చేయాలి

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

మహబూబాబాద్ రూరల్, జనవరి 17: ఖమ్మంలో ఫిబ్రవరి 11, 12 తేదీ ల్లో నిర్వహించనున్న టీపీటీఎఫ్ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత అన్నారు. బుధవారం పట్టణంలోని కార్యాలయంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడా రు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం, విద్యను ఉ మ్మడి జాబితా నుంచి తొలగించి కేంద్రం గుప్పిట్లో పెట్టుకొనేందుకు ప్రయత్నిస్తోందన్నారు. వెంటనే ఉపాధ్యాయులకు కామన్ సర్వీస్ రూ ల్స్‌ను అమలు చేయాలన్నారు. కేంద్రం నిర్లక్ష్యం వల్లే సమస్యలు పేరుకు పోయాయన్నారు. శ్రీశైలం, విష్ణు వర్ధన్‌రెడ్డి, బీ రమేశ్, శ్రీనివాస్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

తొర్రూరు, జనవరి 17: గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ రావుల మమతారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని హరిపిరాల గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్, గ్రంథాలయాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో నీటి సమస్య తీర్చేందుకు మిషన్ భగీరథ ద్వారా వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. యువత పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు గ్రంథాలయాన్ని పంచాయతీలో ప్రారంభించినట్లు తెలిపారు. ఎంపీటీసీ గోపమ్మ, ఉప సర్పంచ్ చెంచర్ల రాజు, రావుల సురేశ్‌రెడ్డి, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్, జనవరి 17: జిల్లాలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ అధికారి శ్రీనివాస్ తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 18 నుంచి ఫిబ్రవరి 6 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. డోర్నకల్‌లో మైనార్టీ బాలికల పాఠశాల, కళాశాల, తొర్రూరులో బాలికల పాఠశాల, కళాశాల, మానుకోటలో బాలుర పాఠశాల, కళాశాల ఉన్నదని, ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న వారు అర్హులన్నారు. పదో తరగతి చదువుతున్న వారు ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్త